# పొరుగింటి పుల్లకూర

సుచంద్ర



"ఎన్నిసార్లు చెప్పాను. గొడ్డుకారం వెయ్యొద్దని, అసలు గుంటూరు పిల్లను చేసుకోవటం నాది బుద్ధి తక్కువ" అష్టోత్తరం ప్రారంభమైంది. స్వరం వేస్తోంది అతగాడికి. సరాల్లోవణుకు మొదలైంది అనితకు. "అయింకేంవుంది! పులుసేమైనా తగలెట్టేవా?" అధికారపు దబాయింపు.
"ఉండండి" ఒదుగుతూ, ఒణుకుతూ వడ్డించింది అనిత...తర్వాత కథాకళీకెదురు చూస్తూ
"నువ్వసలు ఆడదానివేనా! పులుసులో ఇంత ఉప్పు తగలెడతారా యెవరైనా! ఛీ ఈ కొంపలో భోంచేసి వెళ్ళాలనుకోవడం నాది బుద్ధి తక్కువ!... కాపరానికివచ్చి నాలుగేళ్ళయినా మొగుడు వెధవకు తృప్తిగా భోజనంచేసి పెడదామని వుండదు. ఛీఛీ నవల్లు చదవమంటే ఎక్కడలేని యింటరెస్టు. అది నా ఖర్మ. పక్కింటి కాంతంగారి చేతివంట చూడు యెంత బావుంటుందో! ఆరోజు...సత్యనారాయణ వ్రతం నాడు.. ఆహా!" అప్పటి భోజనం గుర్తుకొచ్చి లొట్టలేస్తున్నాడు. అనిత బుర్రలో ఫ్లాష్ వెలిగిందొక్కసారి
"ఏమండీ!" నెమ్మదిగా అనిత పడగ్గది వద్దకు వచ్చింది
"చెప్పేడు! అవతల ఆఫీసుకు బావాలి" బట్టలేసుకుంటూ చూశాడు ఆసక్తిగా.
"అన్నం వండేసరికి....మరి...మరి... కాంతంపిన్నిగారు నేను స్నానం అదీ పూర్తి చేసుకుని వచ్చేసరికి కూరా, పులుసు...రెడీ చేసేశారు" అదీ సంగతి అన్నట్లు చావు కబురుచల్లగా అందించింది అతని మొహం మాడిన పెసరట్టయింది, అనిత ముసిముసి నవ్వులు నవ్వుకుంటూ వంటింట్లోకి నడిచింది●